This question paper contains 4+1 printed pages]

*Your Roll No.................*

**5292**

**B.A. (PROGRAMME)/I** **A**

TELUGU (A)—Paper I

(Admission of 2004 and onwards)

*Time : 3 Hours* *Maximum Marks : 75*

*(Write your Roll No. on the top immediately on receipt of this question paper.)*

1. మీ ఊరిలో మంచినీటి కోసం ప్రజలు పడుతున్న కష్టాలను వివరిస్తూ ఏదైనా దినపత్రికా సంపాదకునికి లేఖను రాయండి. 15

లేదా

భారత దేశంలోని పట్టణ జీవితమెలా ఉంటుందో తెలుపుతూ విదేశంలోని మిత్రునికి లేఖను రాయండి.

2. క్రింది సామెతలలో రెండింటిని వ్యాఖ్యానించండి. 2½

(i) కుక్కతోక పట్టి గోదావరీదినట్లు.

P.T.O.

(*ii*) సంసారి తిరిగి సన్యాసి తిరగక చెడ్డారట.

(*iii*) నోరు మంచిదైతే ఊరు మంచిదౌతుంది.

(*iv*) మింగమెతుకు లేదుగాని మీసాలకు సంపెగనూనె.

3. క్రింది జాతీయాలలో రెండింటిని ప్రయోగ సహితంగ వివరించండి. 2½

(*i*) చెవి కోసుకొను.

(*ii*) పిల్లి శీలం.

(*iii*) భస్మాసుర హస్తం.

(*iv*) ఉడుంపట్టు.

4. ఏవైనా రెండు పారిభాషిక పదాలను వివరించండి. 2×2½=5

(*i*) ఛందస్సు.

(*ii*) శతకం.

(*iii*) విమర్శ.

(*iv*) అనువాదం.

5. ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2×17½=35

(i) తెలుగుతనం తీరుతెన్నులను గూర్చి రాయండి.

(ii) తెలుగువారిలో గల హాస్య ప్రియత్వాన్ని వివరించండి.

(iii) తెలుగు సంస్కృతి పరిరక్షణలో స్త్రీల పాత్రను చర్చించండి.

(iv) తెలుగు బాషకు గల మాధుర్యాన్ని తెలియజేయండి.

6. క్రింది గద్యాంశం చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

5×3=15

"ధనమూల మిదం జగత్" అని పెద్దలంటారు. లోకంలో ధనమున్న వాడే బలవంతుడు. మానమర్యాదలు, గౌరవాదరాలు అతని తరువాతే ఎవరికైనా, "డబ్బుకు లోకం దాసోహం", అనేది నేడు ప్రచారంలో ఉన్న మాట. ఆ కారణం చేత ధనం గలవాడే ఉన్నతుడు. డబ్బుంటే కొండ మీద కోతి అయినా దిగివస్తుందని నానుడి. గొప్ప విద్యావంతులు, ప్రజ్ఞాశీలురు, దీరులు వీరులు ఒక రేమిటి?

ఎంతటి వారయినా సరే ధనికుడి లోబడి నడచుకొనే వారే కాబట్టి ధనవంతుడే సర్వశ్రేష్ఠుడు. అతడికే పౌరుషం, మేదాసంపత్తి, బంధు మిత్రులు, సేవకజనం, సకల సౌకర్యాలు, సర్వ సౌఖ్యాలూను.

ధనం సంపాదనలో ఒక దుఃఖం, దాని రక్షలో మరొక దుఃఖం, వినాశన విషయంలో ఇంకొక దుఃఖం దాగి ఉంది. ధర్మాచరణకోసం ధనం కోరుకోవడం మినహా కోరికలు లేకపోవడమే ఉత్తమం. ప్రియవచనాలతో కూడిన దానం, గర్వం లేని జ్ఞానం, క్షమతో కూడిన శౌర్యం, త్యాగయుక్త మయిన దనం లోకంలో దుర్లభం గదా.

ధనం లేనివారికి నిరంతరం దుఃఖం కలుగుతుంది. దానివల్ల బుద్ధి హీనత ఏర్పడి తద్వారా వారి సర్వ శక్తి యుక్తులూ వేనవికాల జలాశయాలవలె క్షీణించి ఆపదల పాలవుతారు. దారిద్ర్యం వ్యక్తి స్వతంత్ర్యాన్ని హరిస్తుంది. స్వేచ్ఛా రహితుణ్ణి చేస్తుంది. ఆ దారిద్ర్య దుఃఖం యావజ్జీవం వేదనాకరం. అందులోను మానసిక దారిద్ర్యం అత్యంత హేయం. ధనమున్నంత వరకు వదలక వెంట తగిలి యుండే బంధుమిత్రులు, పేరు ప్రతిష్ఠలు, సేవకజనం, సకల పరివారం

ధనం నశించిన మరుక్షణం అంతర్థానమైపోవడం మహా విచిత్రమైన విషయం.

ప్రశ్నలు:

(*i*) లోకంలో దుర్లభమైనవి ఏవి?

(*ii*) ధనంగల వాడే ఉన్నతుడెలా అవుతున్నాడు?

(*iii*) దారిద్ర్యం ఎటువంటిది?

(*iv*) మహావిచిత్రమైన విషయం ఏమిటి?

(*v*) ధనవంతుడు సర్వశ్రేష్ఠుడెలా అవుతున్నాడు?